క్లుప్తంగా

వలంటీర్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం



పార్వతీపురంటౌన్: పట్టణంలో ఖాళీగా ఉన్న వార్డు వలంటీర్ల పోస్టుల్లో భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రామ ప్పలనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం తన కార్యాలయంలో విలే కరులతో మాట్లాడుతూ పార్వతీపురం పురపా లక సంఘం పరిధిలో గల 15 సచివాలయా ల్లో వివిధ కారణాల వల్ల ఖాళీ అయిన 13 వార్డు వలంటీర్ల పోస్టులు భర్తీ చేసేందుకు ఉన్నతాధికారులు ఆదేశించారన్నారు. ఆసక్తి గల యువతీ, యువకుల నుంచి ఈ నెల 7వ తేదీ నుంచి 11 వరకు ఆన్‌లైన్ ద్వారా దర ఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. వార్డు వలంటీర్ల నోటిఫికేషన్‌కు లోబడి మొత్తం పోస్టు లను భర్తీ చేస్తామన్నారు. ఇతర వివరాలకు సమీపంలో గల సచివాలయంలో గానీ, పార్వ తీపురం పురపాలక సంఘం కార్యాలయంలోని సంబంధిత విభాగాల్లో సంప్రదించాలని సూచించారు.

అప్పయ్యపేటలో ముస్లిం సోదరుల స్వర్గధామం



స్వర్గధామం ప్రాంగణాన్ని చదును చేయిస్తున్న బషీర్

సీతానగరం: మండలంలో శ్మశాన వాటిక లేక ఇబ్బందులు పడుతున్న ముస్లిం మతస్తులకు అప్పయ్యపేట గ్రామపెద్దలు చెరువు సమీపం లో ఉన్న ప్రభుత్వభూమిని కేటాయించడంతో శ్మశాన వాటిక నిర్మాణం సోమవారం చేప ట్టారు. ఈ మేరకు మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు ఎస్‌కె బషీర్ మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా తమకు స్వర్గధామంలేక అవస్థలు పడాల్సి వచ్చేదన్నారు. తాజాగా గ్రామ పెద్దల సహకారంతో బీసీలకు ఉన్న స్వర్గధామం పక్కనే తమకు స్థలం కేటాయించడంతో సమస్య తీరనుందన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

సాలూరు: సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న నేప థ్యంలో వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తం గా ఉండాలని వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్ అన్నారు. బాగువలస పీహెచ్‌సీలో ఎంపీపీ రాములమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రోగులకు అందిస్తున్న సౌకర్యాలు, మందుల నిల్వలు, తదితర అంశాలపై ఆరా తీశారు. అనంతరం డిప్యూటీ డీఎంహెచ్‌ఓ వెంకటరమ ణతో కలిసి ఆరోగ్యశాఖాపరమైన వాల్‌పోస్ట ర్లను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి, విద్యా ర్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల చైర్‌పర్సన్ రెడ్డి పద్మావతి, ఎం పీడీఓ రమాదేవి, వైద్యాధికారి రవికిరణ్, తది తరులు పాల్గొన్నారు.

పాత సర్వీస్ రూల్స్ సాధనకు కృషి



మాట్లాడుతున్న ఈయూ నాయకులు

సాలూరు: ఆర్టీసీ ఉద్యోగులకు పాత సర్వీస్ రూల్స్ వర్తించేలా కృషి చేస్తున్నామని ఆర్టీసీ ఈయూ రాష్ట్ర నాయకులు దామోధరరావు, నరసయ్య అన్నారు. పట్టణంలోని సెంటినరీ కమ్యూనిటీ హాల్‌లో ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ విజయనగరం, పార్వతీపురం జిల్లాల కౌన్సిల్ సమావేశం సోమవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, పలు సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందన్నారు. కార్మికు లందరూ ఐకమత్యంగా ఉంటూ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో నాయకులు శ్రీనివాసరావు, ప్రసాద్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ధ్రువపత్రాల అందజేత

భామిని: మండలంలోని ఘనసరలో గ్రామీణ వికాస్ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన కం ప్యూటర్ శిక్షణను పూర్తిచేసిన విద్యార్థులకు సోమవారం ధ్రువపత్రాలు అందజేశారు. మూడు నెలలుగా 57 మంది విద్యార్థులు డిజి టల్ ఎడ్యుకేషన్‌లో ఇక్కడ శిక్షణ పొందారు. వారందరికీ సర్టిఫికెట్లు అందజేసినట్లు నిర్వాహ కుడు ఎరుకుమజ్జి అప్పలనాయుడు తెలిపారు. గ్రామీణ వికాస్ కేంద్రం ఆధ్వర్యంలో పది గ్రామాల్లో విద్యార్థులకు ట్యూషన్ సెంటర్లు, బాలల చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

మిషన్ ఇంద్ర ధనుష్ పరిశీలన

పార్వతీపురంటౌన్: మిషన్ ఇంద్ర ధనుష్ కార్యక్ర మంలో పూర్తిస్థాయిలో పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు వేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి.జగన్‌మోహన్‌రావు సూచించారు. ఈ మేరకు సోమవారం ఆయన 15,19 వార్డులకు చెం దిన అంగన్వాడీ కేంద్రంలో వైద్య సిబ్బంది నిర్వహిం చిన మిషన్ ఇంద్ర ధనుష్ టీకా కార్యక్రమాన్ని సోమ వారం పరిశీలించారు. గత సర్వేలో గుర్తించిన ఎంత మంది అర్హులైన పిల్లలు, గర్భిణులకు వ్యాక్సినేషన్ ప్రణాళిక వేశారు. ప్రస్తుతం వారికి ఏ టీకా వేస్తు న్నారు అనే అంశాలను పరిశీలించారు. యూవిన్ పోర్టల్‌లో టీకా వివరాల నమోదు త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రారంభమైన మిషన్ ఇంద్ర ధనుష్ మొదటి దశ టీకా కార్యక్రమా న్ని ఈ నెల 12 వరకు కొనసాగించాలని, ఏ ఏ ప్రాం తాల్లో టీకా కేంద్రం ఏర్పాటు చేయనున్నది, ముం దుగా నిర్ణయించిన ప్రణాళిక ప్రకారం, యూవిన్‌లో నమోదు చేయాలని, అర్హులను ముందుగానే రిజిస్ట్రే షన్ చేసి టీకా పూర్తయిన తర్వాత వివరాలు వెంటనే నమోదు చేయడం ద్వారా వారికి టీకా సర్టిఫికెట్ ఇచ్చే వీలుంటుందన్నారు. కార్యక్రమంలో సూపర్ వైజర్స్ పుష్ప, జయగౌడ్, ఏఎన్ఎంలు నారాయ ణమ్మ , సావిత్రమ్మ, అంగన్వాడీ సిబ్బంది జ్యోతి, రాజేశ్వరి, భారతి, సూర్యకుమారి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మిషన్ ఇంద్రధనుష్ చిన్నారులకు రక్ష

బలిజిపేట: మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమం చిన్నా రులకు రక్షగా ఉంటుందని ఎంపీపీ నాగమణి అన్నారు. బలిజిపేటలో అంగన్వాడీ కేంద్రం వద్ద మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమాన్ని సోమవారం ఆమె ప్రారంభించారు. ఈనెల 12వ తేదీ వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో చిన్నారులందరికీ వైద్యశాఖద్వారా వ్యాక్సిన్ వేయించాలని కోరారు. అప్పుడే పుట్టిన పిల్లల నుంచి 5సంవత్సరాల పిల లను ముందుగా గుర్తించి వారికి వ్యాక్సిన్ వేస్తామని వైద్యాధికారిణి క్రాంతి కిరణ్మయి ఈ సందర్భంగా తెలిపారు. ప్రతిరోజూ వ్యాధినిరోధక టీకాలను సచివాలయాలు లేదా హెల్త్ వెల్‌నెస్ సెంటర్లలో వేస్తామని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ రాఘ లత, వైద్యాధికారి సందీప్‌రెడ్డి, జెడ్పీటీసీ రవికుమా ర్, మండల ఉపాధ్యక్షుడు సాయిరాం, సీహెచ్‌ఓ వెం కటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.



బలిజిపేట: అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు వ్యాక్సిన్ వేస్తున్న ఎంపీపీ నాగమణి



టీకా కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డీఐఓ డాక్టర్ జగన్మోహన్ రావు

అండగా ఉంటాం..



ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొరను కలిసిన విద్యార్థులు

• ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర

సాలూరు: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థి కి రెండు కిడ్నీలు పాడయ్యాయని, విద్యార్థికి ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని పలువురు విద్యార్థులు మంత్రి పీడిక రాజన్నదొరను కోరారు. మంత్రి స్వగృహంలో రాజన్నదొరను సోమవారం కలిసి విద్యార్థి పరిస్థితి వివరించారు. పేద కుటుంబం కావడంతో వైద్యానికి ఇబ్బంది పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకువ చ్చారు. దీనికి మంత్రి స్పందిస్తూ పూర్తి వివరాలు తెలి యజేస్తే విద్యార్థికి అండగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు జరజాపు సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

వార్డు ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ

సీతానగరం: మండలంలోని గ్రామ పంచాయతీల్లో ఖాళీ అయిన వార్డుమెంబర్ల భర్తీకి ఎన్నికలు నిర్వ హించాలని మార్గదర్శకాలు రావడంతో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎంఎల్ఎన్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ లచ్చయ్యపేట 6వ వార్డుకు ఎన్నికైన సభ్యుడు మృతి చెందాడని, అలాగే జోగింపేటలో 1వవార్డు, 7వ వార్డులకు గిరిజన కుటుంబాలు లేని కారణంగా నామినేషన్లు వేయకపోవడంతో అప్పట్లో ఎన్నిక జరగలేదన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీచేయడంతో ఈనెల 8వ తేదీ నుంచి 10 వతేదీ వరకూ నామినేషన్ల స్వీకరణ జరుగుతుందన్నారు. లచ్చయ్యపేట 6 వ వార్డును బీసీ జనరల్‌కు కేటాయించినట్లు తెలియజేశారు. ఈ నెల 19న ఎన్నికలు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ మండల పంచాయతీ విస్తరణ అధికారి కె.కుమారవర్మ పర్యవేక్షణలో జరు గుతాయన్నారు.

నాభూమి–నా దేశం పనులు పరిశీలన....

మండలంలోని పలుగ్రామాల్లో జరుగుతున్న నా భూమి నా దేశం పనులను నిర్వాహకులు వేగవం తం చేయాలని ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్ కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన సూరం పేట పంచాయతీలోని చిన్నారాయుడుపేట, మరిపి వలస, సూరంపేట గ్రామాల్లో జరుగుతున్న పను లను పరిశీలించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ కె.కుమావర్మ, మాజీ సర్పంచ్ సీహెచ్ సాంబన్న దొర, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.



నా భూమి నాదేశం శిలాఫలకాలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్

మొక్క జొన్నలో కాండం తొలుచు పురుగు నివారణ

సీతానగరం: మొక్కజొన్న పంటపై ఆశించిన తెగుళ్లు, పురుగుల నివారణకు రైతులు జాగ్రత్తలు పాటించాలని ఏఓ ఎస్.అవినాష్ కోరారు. ఈ మేరకు మండలంలోని కోట సీతారాంపురంలో రైతు కె.రత్నాకర్ మొక్కజొన్న పంటలో ఆశించిన తెగు ళ్లను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సం దర్భంగా మాట్లాడుతూ వర్షాలు పంటలకు అనుకూ లంగా కురుస్తున్న కారణంగా చేలు ఏపుగా పెరిగిన వాటిలో మొక్క జొన్నపంట ఒకటన్నారు. మొక్క జొన్న పంటలో కాండం కుళ్లు తెగులును గుర్తిం చామని, తెగులు నివారణకు లీటరు నీటికి 3 గ్రాముల కాప్రాక్స్ క్లోరైడ్ మందు వంతున కలిపిన ద్రావణాన్ని మొక్క చుట్టూ గుంత తవ్వి దానిలో పిచికారీ చేయాలని చెప్పారు. ఈ తెగులు సోకిన పుడు ముందుగా ద్రావణాన్ని పిచికారీ చేసిన తరు వాత మాత్రమే చేనుకు నీరు కట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్బీకే వ్యవసాయ సహాయకులు, జొన్నసాగు రైతులు పాల్గొన్నారు.



కాండంతొలుచు పురుగును పరిశీలిస్తున్న ఏఓ ఎస్.అవినాష్

ఓటమి భయంతోనే టీడీపీ నీచ రాజకీయాలు

పాలకొండ: ప్రజల నుంచి ఆదరణ కరువవడంతో టీడీపీ నాయకులు నీచ రాజకీయాలకు పాల్పడుతు న్నారని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు గొండు కృష్ణమూర్తి ధ్వజమెత్తారు. పాలకొండలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. పుంగనూరులో హింసను ప్రేరేపించడం ద్వారా చంద్రబాబు తన నైజాన్ని బయటపెట్టారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో గెలుస్తామన్న నమ్మకం లేకే టీడీపీ నాయ కులు రాష్ట్రంలో హింసా కాండలకు ప్రేరేపించే విధం గా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. చంద్ర బాబు దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్, లోకేష్ యాత్రల పేరుతో చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్ట్ చదువుతున్నార ని, హింసను ప్రేరేపించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పై బురద జల్లి సానుభూతి పొందాలని ప్రయత్నిస్తు న్నారని ఆరోపించారు. పోలీసులపై రాళ్లతో దాడి చేయించి వారిని గాయపరిచారని, అదే పోలీసులు కాల్పులు చేపడితే అందులో లబ్ధిపొందాలని చంద్ర బాబు కుటిల ఆలోచన అని అన్నారు. దెబ్బలు తగి లినా కూడా పోలీసులు సహనంతో ఉండటంతో చం ద్రబాబు కుట్ర ఫలించలేదన్నారు. కుప్పంలోనూ చంద్రబాబుకు ప్రజల నుంచి మద్దతు కరువు కావ డంతో అసహనంతో ఇటువంటి రాజకీయలు చేస్తు న్నారని ఆరోపించారు. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో అల్లర్లు సృష్టించి, కులాలు, మతాల పేరుతో ప్రజ లను రెచ్చగొట్టి లబ్ధిపొందాలని చంద్రబాబు చూస్తు న్నారని దుయ్యబట్టారు. ప్రజలు సంయమనం పాటించాలని, మోసగాడు చంద్రబాబు నైజం గుర్తించాలని కోరారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ విక్రాంత్, తదితరులు

ఆదివాసీ దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన

సాలూరు: పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానం లో రేపు బుధవారం నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఏర్పాట్లను ఐటీడీఏ పీఓ విష్ణుచరణ్ సోమవారం పరిశీలించారు. సభా ప్రాంగణానికి వచ్చిన ఆయన వివిధ శాఖల అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాట్లకు సంబంధించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డ్వామా పీడీ రామచం ద్రరావు, ఐటీడీఏ ఈఈ శాంతేశ్వరరావు, జీసీసీ డీఎం మహేంద్ర , డిప్యూటీ డీఎంహెచ్‌ఓ వెంక టరావు, డీడీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సుడిగాలి పర్యటన



వైటీసీలో భోజనాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ వెంకటరమణ

సాలూరు: డిప్యూటీ డీఎంహెచ్‌ఓ వెంకటరమణ సాలూరు పట్టణం, మండలంలో సోమవారం సుడిగాలి పర్యటన చేశారు. పట్టణంలోని వైటీ సీలో గిరిశిఖర గర్భిణుల వసతిగృహాన్ని.. మం డలంలోని బాగువలస పీహెచ్‌సీని.. పాచిపెంట మండలం గురివినాయుడుపేట పీహెచ్‌సీలను పరిశీలించారు. విధి నిర్వహణలో అలసత్వం తగదని, వర్షాలు పడుతున్న నేపథ్యంలో సీజ నల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. వైటీసీలో గర్భిణులకు అందిస్తున్న భో జనాన్ని పరిశీలించారు.

కేంద్ర ప్రభుత్వ తీరుపై సీఐటీయూ ఆందోళన

పాలకొండ రూరల్: కేంద్ర ప్రభుత్వం తీరుతో ప్రజల ప్రయోజనాలకు భంగం వాటిల్లుతోందని సీఐటీయూ నాయకులు నినదించారు. ఈ మేరకు సోమవారం పాలకొండలో భారీ ర్యాలీ చేప ట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లలో మోదీ దేశాన్ని కార్పొరేటు సంస్థలకు అప్పగించారని, ప్రజలను అప్పుల ఊబిలోకి నెట్టారని మండిపడ్డారు. ప్రజా ప్రయోజనాలను కాపాడేందుకు మోదీ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈ నెల 9న కేంద్రం తీరును నిరసిస్తూ దేశ వ్యాప్తంగా చేపట్టనున్న ఆం దోళనలు, మహా ధర్నాలు, నిరసనల్లో ప్రజలంతా పాల్గొనాలని కోరారు. ర్యాలీలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దావాల రమణారావు, కె.రాము, సం ఘమేశ్వరరావు, సంజీవి, సురేష్, శ్రీదేవి, విమల, భాస్కరరావు తదితరులున్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

జియ్యమ్మవలస: మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసరావు తెలిపారు. ఎంపీటీసీలు, సర్పం చ్‌లతో పాటు వివిధ శాఖల అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారంతో తప్పకుండా హాజరు కావాలని కోరారు.

కొత్త ఓటర్ల నమోదుపై దృష్టి పెట్టాలి

పాలకొండ: కొత్త ఓట ర్లను చేర్పించడంలో బూత్ లెవెల్ కమిటీలు చురుగ్గా పనిచేయాలని వైఎస్సార్ సీపీ పాలకొండ నియో జకవర్గ పరిశీలకులు గొం డు కృష్ణమూర్తి సూచిం చారు. నియోజకవర్గ పరి శీలకునిగా నియమితు లైన తరువాత తొలిసా రిగా సోమవారం పాలకొండ వచ్చిన ఆయన పార్టీ సీనియర్ నాయకుడు పాల వలస రాజశేఖరంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ విక్రాంత్‌తో పాటు నియోజకవర్గ నాయకులు కృష్ణ మూర్తిని సన్మానించారు. అనంతరం ఆయన పార్టీ నాయకులతో నియోజకవర్గ రాజకీయాలపై చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని, ప్రతిపక్షాల తప్పుడు ఆరోపణలపై దీటుగా స్పందిం చాలని సూచించారు.



కృష్ణమూర్తిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ విక్రాంత్, తదితరులు

పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



వార్డుల్లో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే జోగారావు

• ఎమ్మెల్యే అలజంగి జోగారావు

పార్వతీపురవ టౌన్: పార్వతీపురం పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని అందులో భాగంగా పార్వతీపురం పురపాలక సంఘంలో 'నా అడుగు మీకోసం' అనే వినూత్న కార్యక్రమం చేపట్టామని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. ఈ మేరకు సోమవారం వార్డుల్లో ప్రజలకు అవసరమైన శానిటే షన్, కాలువలు, రోడ్లు, తాగునీటి సమస్యలను గుర్తించేందుకు జగన్నాథపురంలో ఈ కార్యక్రమా న్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డుల్లో గుర్తించిన సమస్యలను పుర పాలక సంఘం అధికారులకు వివరించడమే కాకుం డా మరుసటి రోజు నుంచే సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ వినూత్న కార్యక్రమం ప్రతిరోజూ క్రమం తప్పకుండా నిర్వహించేందుకు చర్యలు చేప ట్టామన్నారు.

కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్‌చైర్మన్ యిండుపూరు గున్నేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృ ష్ణ, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మంత్రి రవి కుమార్, స్థానిక కౌన్సిలర్‌లు రణభేరి బంగారునాయుడు, రణభేరి చిన్నం నాయుడు, సంఘంరెడ్డి లక్ష్మీపా ర్వతి, సువ్వాడ లావణ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక విద్యా విధానం సద్వినియోగం చేసుకోవాలి

బలిజిపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సార్వత్రిక విద్యావిధానం ద్వారా విద్యను నేర్చుకోవడం ఎంతో ప్రయోజనకరమని ఎంఈఓ సామల సింహాచలం తెలిపారు. ఈ మేరకు బలిజిపేట ఎంపీడీఓ కార్యా లయం వద్ద సార్వత్రిక విద్యా విధానం పోస్టర్‌ను సోమవారం విడుదల చేశారు. చదువుకు దూరమైన వారికి, బడి మధ్యలో మానివేసిన వారికి, పదవ తర గతి పరీక్షలలో తప్పినవారికి, ఎటువంటి విద్యార్హత లు లేకుండా 14సంవత్సరాలు పూర్తయిన వారు అర్హు లన్నారు. దీనికి గరిష్ఠ వయోపరిమితి లేదని, సెల వురోజుల్లో తరగతులకు హాజరుకావచ్చని తెలిపారు. ఈ కోర్సులో వృత్తి విద్య సబ్జెక్టులకు అవకాశం ఉంద న్నారు. మహిళలు, వివిధ వృత్తి, వ్యాపార రంగాల లో ఉన్నవారు, ప్రజా ప్రతినిధులకు ఎంతో ఉపయో గపడుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎ.ర వికుమార్, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఏఓ భానుమూర్తి, కె.వెంకటరమణ, భద్ర పాల్గొన్నారు.



పోస్టర్‌ను విడుదల చేసిన ఎంఈఓ, అధికారులు

జీజీఎంపీ నిధులతో సీసీ రోడ్డు పనులు

సీతానగరం: మండలంలోని కామందొరవలసలో రహదారి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడు తున్న వీధుల్లో అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రభు త్వం జీజీఎంపీ నిదులు మంజూరుచేసిందని కార్యద ర్శి లక్ష్మి తెలియజేశారు. ఈ మేరకు సోమవారం ఆమె మాట్లాడుతూ గ్రామంలోని శివారు వీధిలో మట్టిరోడ్డు కారణంగా దశాబ్దకాలంగా రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే అలజంగి జోగారావు వచ్చిన సమయంలో రోడ్డు వేయాలని ప్రజలు కోరడంతో స్పందించి జీజీఎంపీ నిధులు మంజూరుచేసినట్లు తెలియ జేశారు. ఈ మేరకు సర్పంచ్ బి.శ్రీనివాసరావు, సచివాలయ కన్వీనర్ల ఆధ్వర్యంలో సీసీ రోడ్డు, కాలువ వేయడానికి రోడ్డుపై మట్టి, పేరుకుపోయిన చెత్తకుప్పలను తొలగించి పనులు చేపట్టడానికి చదు నుచేయిస్తున్నామని చెప్పారు.



జేసీబీతో మట్టిని తొలగింపు పనులను పరిశీలిస్తున్న కార్యదర్శి లక్ష్మి

చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం



అరసాడలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జమ్మాన

• టిడ్కో ఛైర్మన్ జమ్మాన

బలిజిపేట: చేనేత కార్మికులకు వైఎస్సార్‌సీపీ ప్రభు త్వం అండగా ఉందని ఏపీ టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బలిజిపేట మండలంలోని అరసాడలో చేనేత కార్మికులతో కలిసి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడిగా ప్రజా సంకల్పయాత్రలో చేనేత కుటుంబాల కష్టాలను గుర్తించి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెం టనే వారిని ఆదుకున్నారన్నారు. సంవత్సరానికి రూ.24వేలు ఆర్థికసాయం, 50సంవత్సరాలకే పిం ఛను పథకం వారికి వర్తింపచేయడం గొప్ప విషయ మన్నారు. చేనేత కార్మికులకు ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జి.ప్రభావతి, రాజు, మాజీ సర్పంచ్ గౌరి, జగదీష్, బర్లి సర్పంచ్ అప్పలనాయుడు, తదితర లు పాల్గొన్నారు.

చేనేత పరిశ్రమకు ప్రభుత్వ ప్రోత్సాహం

బలిజిపేట: చేనేత పరిశ్రమకు ప్రభుత్వం అం దిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాకుళం హ్యాండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ అసిస్టెం ట్ డెవలప్‌మెంట్ అధికారి వెంకటరమణ తెలిపారు. ఈ మేరకు బలిజిపేట మండలంలోని నారాయణపు రంలో శ్రీనీలకంఠేశ్వర చేనేత సొసైటీ అధ్యక్షుడు కె.వీర్రాజు ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ చేనేత పరిశ్రమను అం దరం కలిసి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తోం దని, వాటితో పరిశ్రమను అభివృద్ధి పరుచు కోవాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షుడు కె.అప్పారావు, సీహెచ్.నారాయ ణరావు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



నారాయణపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న చేనేత కార్మికులు